తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్.

★★★★★

ఎ.ఎస్ నెం. 74/2015

మధ్య:

శ్రీమతి. బూరుగు వీణా భర్త: నవీన్ కుమార్ ... పిటిషనర్/అప్పీలుదారు (లు)

మరియు

కోల్కారి సత్యనారాయణ, తండ్రి: కె చంద్రయ్య మరియు ఇతరులు ... ప్రతివాది (లు)

తీర్పు వెలువడిన తేదీ: 06.08.2015

అనుమతి కొరకు సమర్పించబడింది:

గౌరవనీయ న్యాయమూర్తి ఎం. సత్యనారాయణ మూర్తి

1 స్థానిక వార్తాపత్రికల రిపోర్టర్లను తీర్పులను చూడటానికి అనుమతించవచ్చా? అవును/లేదు

2 తీర్పు యొక్క కాపీలు లా రిపోర్ట్స్/జర్నల్స్ గా మార్క్ చేయవచ్చా అవును/కాదు

3 లార్డ్ షిప్ తీర్పు యొక్క సరియైన కాపీని చూడాలనుకుంటున్నారా? అవును/కాదు

గౌరవనీయ న్యాయమూర్తి ఎం. సత్యనారాయణ మూర్తి

అప్పీల్ నెం.74/2015

తీర్పు:

సవాలు చేయబడుతున్న డిక్రీ కేవలము, VIII అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మెదక్ ద్వారా దావా పత్ర తిరస్కరణ పై ప్రధాన అప్పీలును పరిష్కరించుటను దరఖాస్తును అలకించు దశలో, అప్పీలుదారు మరియు ప్రతివాదుల ప్రాజ్ఞులు న్యాయవాదులు అంగీకరించినారు.

VIII అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మెదక్ వారి సమక్షములో అప్పీలుదారు వాది మరియు ప్రతివాదులు/ప్రతివాదులు వారిని ఇకముందు అప్పీలుదారుమరియుప్రతివాదులుగా పేర్కొనబడుదురు

తన తండ్రి మరణించిన తరువాత షెడ్యూల్ ఆస్తికి స్వాధీనాధికారము పొంది, ఆమె తండ్రి యొక్క చట్టపరమైన వారసురాలైనందువలన షెడ్యూల్ ఆస్తి స్వాధీనమును

పొందుటకు అప్పీలుదారు/వాది దావాను దాఖలు చేసెను. ఆర్డర్ VII రూల్ 11 సిపిసి కింద అధికారాన్ని వినియోగించుచూ, సువర్ణ మరియు కుమారి వీణ దాఖలు చేసిన గతంలోని ఓ.ఎస్.నెం.760/1980 లో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, సిటీ సివిల్ కోర్ట్, హైదరాబాద్ యొక్క తీర్పు దృష్ట్యా, పూర్వమే నిర్ణయించిన *తీర్పు* అను కారణము పై దావాను తిరస్కరించెను.

పూర్వమే నిర్ణాయించబడిన తీర్పు అను సూత్రముపై వాది యొక్క క్లెయిమ్ నిషేధము అను కారణముపై సి.పి.సి. ఆర్డర్ VII రూల్ 11 సిపిసి క్రింద, క్రింది కోర్టు యొక్క ప్లెయింట్ తిరస్కరణ ఒక కారణము కాదని అప్పీలుదారు వాది యొక్క గౌరవనీయ *న్యాయవాది* వాదించెను.గౌరవనీయ న్యాయవాది సుప్రీంకోర్టు యొక్క కమల మరియు కే.టి. ఈశ్వర్ సా అను తీర్పును ఈ కోర్టు దృష్టికి తెచ్చెను.

*దీనికి విరుద్ధంగా,* ప్రతివాదులు/ప్రతివాదుల యొక్క గౌరవనీయ న్యాయవాది ట్రయల్ కోర్ట్ జారీ చేసిన డిక్రీ మరియు తీర్పుకు మద్దతు ఇవ్వడానికి నిజాయితీగా ప్రయత్నించెను, మరియు పూర్వమే నిర్ణయించబడిన తీర్పు అనే సూత్రం ద్వారా దావా *క్లెయిమ్* నిశేధిOచబడిందని మరియు దావా వేయుటకు మరియు ప్లెయింట్ లోని ఆరోపణలు బహిర్గతం చేయవని పునరుద్ఘాటించారు. మరియు ప్లెయింట్ లో పేర్కొన్న పూర్వపు డిక్రీ ప్రస్తుత దావా లో అప్పీలుదారుని యొక్క క్లెయిమునకు ముగింపును పెట్టును.కాబట్టి, ట్రయల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వు చట్ట ప్రకారం జారీ అయినది.

ఆర్డర్ VII రూల్ 11 సిపిసి ప్లెయింట్ తిరస్కరించడంలో వ్యవహరిస్తుంది మరియు ప్లెయింట్ ను ఎప్పుడు తిరస్కరించవచ్చునో, అనేక పరిస్థితులను

వివరిస్తుంది.సరియగు అవగాహన కొరకు , ఆర్డర్ VII రూల్ 11 క్రింద ఉదహరించబడింది:

"11. వాదనను తిరస్కరించడం:-ఈ క్రింది సందర్భాల్లో
ప్లెయాయింట్
తిరస్కరించబడుతుంది:-

(ఎ). వాజ్య కారణములేక పోవటం.

(బి) ఒక్కొక్కసారి వాది తాను కోరిన పరిహారాన్ని తక్కువగా విలువ కట్టవచ్చు. అటువంటి సందర్భములో విలువను సరిచేసుకొనేందుకు కోర్టు కొంత వ్యవధిని ఇస్తుంది. కోర్టు ఇచ్చిన వ్యవధి లోపల విలువను సరిచేయక పోవటం.

(సి) దావా పరిహారము సరిగానే విలువ కట్టినప్పటికి తక్కువ కోర్టు ఫీజును చెల్లించి దావా దాఖలు చేసిన సంధర్భములోకోర్టు నిర్దేశించిన వ్యవధి లోపల, కోర్టు కోరిన విధముగా అవసరమైన కోర్టు ఫీజును చెల్లించినసందర్భములు.

(డి) దావా పత్రములోని అంశములను బట్టి చేసే దావా చట్టరీత్యా చెల్లుబాటు కాకపోవడం

(ఇ) దావా పత్రము రెండు కాపీలు దాఖలు చేయని సంధర్భములు (ఈ క్లాజు 49/1999 చట్టము ద్వారా చేర్చబడినది).

(ఎఫ్) రూల్ 9 లోని నిబంధనలను వాది శిరసావహించని సంధర్భములు(ఈ క్లాజు 22/2002 ద్వారా చేర్చబడినది).

వాస్తవములు వాజ్య కారణములు వెల్లడించినచో, ప్లెయింట్ ను తిరస్కరించి వచ్చునని, ప్రతివాదులు /ప్రతివాదులు ఎదిర కక్షిదారుల ప్రాజ్ఞుల న్యాయవాది పేర్కొనెను.

వ్యాజ్య కారణము అను అంశమును తాకకుండా, ఇంతకు ముందు ఇవ్వబడిన తీర్పు అను కారణము మీద మాత్రమే, విచారణ, విచారణ కోర్టు, ప్లెయింట్ ను తిరస్కరించినది.

అందువలన, *వ్యాజ్య కారణమును* వెల్లడించని ప్లెయింట్ లోని ఆరోపణల ఆధారముగా అప్పీలును నిర్ణయించుట నాకు సమర్ధనీయము కాదు.ఇంతకు పూర్వమే ఇవ్వబడిన తీర్పు నిషేధము వలన వాది యొక్క క్లెయిమ్ తిరస్కరించబడుట అను ఒకే కారణమును ట్రయల్ కోర్టుచే నమోదు చేయబడినవి.వాస్తవమును, ఇంతకు పూర్వము ఇవ్వబడిన తీర్పు అను వాదాంశము అనునది కేవలము న్యాయపరమైన ప్రశ్న కాదు.ఇది వాస్తవం మరియు చట్టం యొక్క మిశ్రమ ప్రశ్న మరియు అది ఆర్డర్ VII *రూల్* 11 క్రింద ఆరంభములోనే ప్లెయింట్ తిరస్కరించడానికి *ఇది ఒక* కారణం కాదు. అప్పీలుదారు /వాది యొక్క గౌరవనీయులైన న్యాయవాది (పైన చెప్పిన) కమలా కేసులోని తీర్పును మా దృష్టికి

> "22. కోడ్ యొక్క ఆర్డర్ 7 రూల్ 11 (డి) యొక్క ప్రయోజనము *కొరకు,* ఎటువంటి పరిమాణమైన సాక్ష్యాలను పరిశీలించలేము.కక్షిదారుల మధ్య తలెత్తే వ్యాజ్యాంశముల యొక్క యోగ్యతలు ఆ దశలో కోర్టు పరిధిలో ఉండజాలవు.పేర్కొన్న చట్టము క్రింద అన్నీ అంశములు ఒక ఉత్తర్వుకు సంబంధించి ఉండవు.
>
> 23.ఇంతకు పూర్వము ఇవ్వబడిన తీర్పు అను సూత్రములను, ఆకర్షించినప్పుడు కోడ్ లోని సెక్షన్లు 12(ఎస్ఐసి 11) దృష్ట్యా మరొక దావాను నిషేధించబడును.చట్టం మరియు *వాస్తవం* యొక్క మిశ్రమ ప్రశ్నతో కూడిన ప్రశ్న, ఇది దావాను పరిశీలించడమే కాకుండా ఇతర సాక్ష్యాలను మరియు మునుపటి దావాలో జారీ చేసిన ఉత్తర్వును ప్రాథమిక అంశముగానో లేదా తుది విచారణగానో తీసుకోవచ్చు, కాని, ఆ దశలో పేర్కొనబడిన ప్రశ్నను నిర్ణయించజాలరు. "

పైన పేర్కొన్న తీర్పులో నిర్దేశించబడిన సూత్రాల నుండి, పూర్వము ఇవ్వబడిన తీర్పు యొక్క అభ్యర్ధన *అనునది* చట్ట సంబంధిత ప్రశ్న కాదు మరియు ఇది వాస్తవం మరియు చట్టం యొక్క మిశ్రమ ప్రశ్న, ఇది సాక్ష్యాలను ప్రవేశపెట్టుట ద్వారా మాత్రమే దాని నిర్ధారణకు కావాల్సినది.

దావాను దావాగా నమోదు చేసే దశలో,దావా పత్రములో ఏదైనా జోడించుట లేక తొలగించుట కోర్టు చేయరాదు మరియు వాదనల ఆధారంగా మాత్రమే, దావా పత్రమును దావాగా నమోదు చేయవచ్చునో లేదో ఆర్డర్ VII రూల్ 11 సిపిసి యొక్క, దాని పరిమితులకు లోబడి కోర్టు నిర్ణయించవచ్చును మరియు అప్పీలుదారు యొక్క దావా ఇంతకు పూర్వము ఇవ్వబడిన తీర్పు అను సూత్రముపై నిషేధించబడును.అందువల్ల, ప్లేయింట్ నమోదు చేసే దశలో, ఇంతకు పూర్వము ఇవ్వబడిన తీర్పు అను సూత్రం ఆధారముగా దావాను వాదనను *తిరస్కరించుట* అనుమతించబడదు మరియు అలాంటి పరిశీలనను రికార్డులోనికెక్కించుట అవాంఛనీయము.అందువల్ల, ట్రయల్ కోర్టు యొక్క ప్లేయింట్ ను తిరస్కరించుచూ జారీ చేసిన ఉత్తర్వు పైన చెప్పిన అపెక్స్ *కోర్టు యొక్క* తీర్పులోని న్యాయ నిర్దేశము దృష్ట్యా దోషపూరితమైనది.ట్రయల్ కోర్ట్ జారీ చేసిన ఉత్తర్వు దోషపూరితము మరియు ఆర్డర్ VII రూల్ 11 యొక్క పరిధికి మించినది కనుక, ఇందుమూలముగా రద్దు చేయబడినది.

నా పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా, ట్రయల్ కోర్టు ప్లేయింట్ ను దావాగా నమోదు చేయాలని ఆదేశించింది మరియు కక్షిదారులు చట్టానికి అనుగుణంగా వారికి అందుబాటులో ఉన్న ఏ వాదనలు అయినా ఇంతకు పూర్వము నిర్ణయించబడిన తీర్పు అను వాదనతో సహా ట్రయల్ కోర్టు సమక్షములో చేయుటకు స్వేచ్ఛ ఇవ్వబడినది.

పై పరిశీలనలతో, అప్పీల్ దావా అనుకూలముగా అనుమతించడినది.ఖర్చులకు

సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

ఎం. సత్యనారాయణ మూర్తి, న్యాయమూర్తి

ఆగష్టు 06,2015

---

[1] 2008 (12) సుప్రీంకోర్టు కేసులు 661